


# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఏప్రిల్ 13 2025 సంపుటి :0 సంచిక :181 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## 'భూభారతి'పై ప్రతి మండలంలో అవగాహన సదస్సు: సీఎం రేవంత్

హైదరాబాద్: ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతి పోర్టల్‌ను రూపకల్పన చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. భూభారతి పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న భూభారతిని ఈ నెల 14 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన 3 మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు సీఎం తెలిపారు. భూభారతి పోర్టల్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించే బాధ్యత కలెక్టర్లదేనని సీఎం స్పష్టం చేశారు.



## ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని కాపాడాం



2 లో

- కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూములు ప్రైవేటుపరంగా మారకుండా రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలిపారు.
- ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని చెప్పారు.
- కొందరు ఏఐ ఫేక్ వీడియోలు సృష్టించి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.
- హెచ్‌సీయూ పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయంటూ అవాస్తవాలు ప్రచారం చేశారని అన్నారు.




- "సన్నబియ్యం మోడీది" అంటూ బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని విమర్శించారు.
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదంటూ ప్రశ్నించారు.
- కేంద్రం దక్షిణాది ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులను ఉత్తరాది రాష్ట్రాలకు పంపుతోందని ఆరోపించారు.
- సోనియాగాంధీ గారు గొప్ప నాయకురాలిగా కొనియాడారు.
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలా పోరాటం చేయగలవాళ్లమని వ్యాఖ్యానించారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో పర్యటించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సన్నబియ్యం పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. సన్న బియ్యం మోడీది అని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారని.. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడ ఎందుకు ఇవ్వడం లేదంటూ ప్రశ్నించారు. కేంద్రం మనం కట్టే పన్నులు ఉత్తరాదికి పంచుతోందని అన్నారు వివేక్ వెంకటస్వామి. సోనియాగాంధీ గారు గొప్ప మనిషి అని.. అధికారంలో ఉండి ప్రతిపక్షంలో ఉన్నట్టు పోరాటం చెసెవాల్లమని అన్నారు.
అంబేద్కర్ మనందరికి దారి చూపించాడని.. ఇన్ని విగ్రహాలు ఎందుకు పెడుతున్నారని అనుకుంటారు కానీ.. ఆయన విగ్రహం చూసినప్పుడు అందరికి ఆదర్శంగా.. చదవాలి అనిపించేలా ఉంటుందని అన్నారు. కాకా వెంకటస్వామి గారి సూచన తో దాదాపు 120 కి పైగా విగ్రహాలు నెలకొల్పానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జై బాపు జై సంవిధాన్ నినాదం తీసుకుందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 900 కోట్ల సిఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిందని అన్నారు. పేజి 2లో

## కేటీఆర్ మాటల్లో వాస్తవం లేదు: చామల కిరణ్‌కుమార్



హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కేటీఆర్ నోటికొచ్చినట్లుగా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీజీఐఐసీకి

పేజి 2లో

## వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య (85) మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



2 లో

## మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ..

### సీఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు



- చిన్నకోడూరు మండలంలో 5,300 మందికి మాత్రమే రుణమాఫీ.
- 7,352 మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగలేదని ఆరోపణ.
- రాష్ట్రంలో ఏ గ్రామంలో అయినా 100% రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే ముక్కునేలకు రాసి రాజీనామా

2 లో

## శాఖ నుంచి 42 వేసవి ప్రత్యేక రైళ్లు.. వివరాలు ఇవే!




- విశాఖపట్నం నుంచి వివిధ ప్రాంతాలకు రైల్వే శాఖ వేసవి ప్రత్యేక రైళ్లు నడపనుంది. ఆ వివరాలు ఇవీ..

ఇంటర్నెట్ డెస్క్: వేసవి రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లను నడిపేందుకు సిద్ధమైంది. విశాఖ-బెంగళూరు, విశాఖపట్నం- తిరుపతి, విశాఖపట్నం- కర్నూలు సిటీ మధ్య మొత్తం 42 వేసవి వీక్లీ ప్రత్యేక రైళ్లను నడపనుంది. పేజి 2లో

## పాస్టర్ ప్రవీణ్ బైక్‌ను ఏ వాహనమూ ఢీకొనలేదు..

కీలక విషయాలు వెల్లడించిన ఐజీ



2 లో

## వారంలోగా క్షమాపణ చెప్పాలి.. భారాస నేతకు టీజీపీఎస్సీ నోటీసులు

- భారాస నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డిపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆగ్రహం వ్యక్తం చేసింది.

2 లో

## వారంలోగా క్షమాపణ చెప్పాలి.. భారాస నేతకు టీజీపీఎస్సీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: భారాస నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డిపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరువు నష్టం దావా వేసింది. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 ఫలితాల విషయంతో తప్పుడు ఆరోపణలు చేశారని రాకేశ్‌రెడ్డికి కమిషన్ నోటీసులు ఇచ్చింది. వారంలో రోజుల్లో సమాధానమిచ్చి క్షమాపణలు చెప్పాలని కమిషన్ డిమాండ్ చేసింది. లేదంటే పరువునష్టం, క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. ఇకపై భవిష్యత్తులో ఎలాంటి ఆరోపణలు చేయొద్దని రాకేశ్‌రెడ్డికి సూచించింది.

## వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య (85) మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. “ లక్షలాది మొక్కలు నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి” అంటూ రాసుకొచ్చారు.

## శాఖ నుంచి 42 వేసవి ప్రత్యేక రైళ్లు.. వివరాలు ఇవే!

మొదటిపేజీ తరువాయి


ఏప్రిల్ 13 నుంచి మే నెలాఖరు నుంచి ఈ రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి.

**విశాఖపట్నం-బెంగళూరు (14)**

విశాఖపట్నం- బెంగళూరు (ట్రైన్ నం.08581/08582) ఆది వారం, తిరుగు ప్రయాణంలో సోమవారాల్లో ఈ రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడురు, రేణిగుంట, జోలార్‌పేట్, కుప్పం, బంగారుపేట, కృష్ణరాజపురం స్టేషన్లలో ఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయి.

**విశాఖపట్నం- తిరుపతి (14)**

విశాఖపట్నం నుంచి తిరుపతికి (08547) ప్రతి బుధవారం, తిరుగు ప్రయాణంలో (08548) గురువారాల్లో ఈ రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలోఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, జనరల్ కోచ్‌లు ఉంటాయి.

**విశాఖ-కర్నూలు సిటీ (14)**

ప్రతి మంగళవారం విశాఖ నుంచి కర్నూలు సిటీకి (08545), తిరుగు ప్రయాణంలో బుధవారాల్లో (08546) రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు, దిగువమెట్ట, నంద్యాల, డోన్ స్టేషన్లలో ఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, జనరల్ కోచ్‌లు ఉంటాయి. ఈ రైళ్ల తేదీల వివరాలు వెల్లడయ్యాయి గానీ, ఏ సమయానికి బయల్దేరతాయనే వివరాలు వెల్లడించలేదు.

## ‘నేషనల్ హెరాల్డ్’ కేసు.. ఈడీ కీలక చర్యలు



నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు ‘ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్’ (%జుణ%) ప్రకటించింది. దిల్లీ, ముంబయి, లఖ్‌నవూల్లోని ఆస్తులపై ఈమేరకు నోటీసులను అతికించినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్‌ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.
నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న ‘యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్’ దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో ‘యంగ్ ఇండియన్’లో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో ఉన్న ‘యంగ్ ఇండియన్’కు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది.

**నేషనల్ హెరాల్డ్... ఇదీ అసలు వివాదం!**

ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్‌మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసింది.

## సన్న బియ్యం మోడీ ఇస్తే.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదు: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని.. కేసీఆర్ ఎక్కడా సరిగా డబుల్ బెడ్రూం ఇళ్ళు కూడా కట్టలేదని.. కోడళ్లు, కూతురికి వందల ఎకరాలు ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారని అన్నారు. ఇప్పుడు సన్న బియ్యం ఇస్తామని ఎవరూ ఊహించలేదని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం మాఫియా నడిచిందని అన్నారు వివేక్ వెంకటస్వామి. రాజీవ్ గాంధీ యువ వికాసం ద్వారా యువకులకు మేలు జరుగుతుందని.. ప్రజాపాలన ద్వారా రేవంత్ రెడ్డి గారు అందరికి మంచి చేస్తున్నారని అన్నారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.

## మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ.. సీఎం రేవంత్ పై హరీష్ రావు విమర్శలు

మొదటిపేజీ తరువాయి
సిద్దిపేట: సీఎం రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్ గ్రామంలో వడగండ్ల వానతో దెబ్బతిన్న పంట పొలాలను శనివారం (ఏప్రిల్ 12) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట్ చిన్నకోడూరు మండలంలో రుణమాఫీ జరిగిన రైతులు 5,300 మంది ఉంటే.. ఇంకా 7,352 మందికి రుణమాఫీ జరగలేదన్నారు.
రుణమాఫీ విషయంలో ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నా.. రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా చెల్లిస్తామని బడ్జెట్లో నిధులు కూడా కేటాయించి మొండి చేయి చూపించిందని.. ప్రభుత్వం నిజంగా పంటల బీమా చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని విమర్శించారు.
అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలని, వచ్చే వాన కాలంలో విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని, 25 వేల ఇన్పుట్ సబ్సిడీ ఎకరానికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెట్లు నరికే రేవంత్ రెడ్డి.. చెట్లు నాటే వనజీవి రామయ్యకు సంతాపం తెలపడం అంటే హంతకుడే సంతాపం తెలిపినట్టుందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు పనుల వల్ల అధికారులు బలయ్యే పరిస్థితి ఏర్పడిందని.. ఉద్యోగాలు పోయి అధికారులు జైలుకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ బైక్‌ను ఏ వాహనమూ ఢీకొనలేదు..

మొదటిపేజీ తరువాయి
రాజమహేంద్రవరం: పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టినట్లు ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ఆయన వివరాలు వెల్లడించారు. “ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబసభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయి.
ప్రవీణ్ శరీరంలో మద్యం ఆనవాళ్లు
ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లు ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పింది. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు.
ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారు” అని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు.

## కేటీఆర్ మాటల్లో వాస్తవం లేదు: చామల కిరణ్‌కుమార్

మొదటిపేజీ తరువాయి
ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీజీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీజీఐఐసీలో పడ్డాయని వివరించారు. ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో.. కంచ గచ్చిబౌలి భూములు.. హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

## ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని కాపాడాం

మొదటిపేజీ తరువాయి


హైదరాబాద్: ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
“సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ ప్రక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం” అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తి అరెస్టు









**కరపత్రం మందమర్రి ఏప్రిల్ 12:-**
పట్టణంలోని దీపక్ నగర్ ప్రాంతంలోని ఒక ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్న యువకుడిని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ, ఐపీఎస్, డిఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ల ఉత్తర్వుల మేరకు, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డిల ఆదేశాలతో పట్టుకున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని దీపక్ నగర్ కు చెందిన మైనర్ యువకుడు (16 సంవత్సరాల 8 నెలలు) తన ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి, ఆ ఇంటిని తనిఖీ చేయగా, ఇంటి వెనకాల 12 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని తెలిపారు. వెంటనే ఆ మొక్కలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని, ఆ బాలుడిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా, ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు పెంచుతున్నట్లు, అదేవిధంగా తాగుతున్నట్లు తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ, వారి కదలికలను, చెడు అలవాట్లు గుర్తించాలని కోరారు. గంజాయి సేవించే వారిపై, గంజాయి పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమాచార సేకరణలో చురుకుగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ అభినందించి, రివార్డు అందజేశారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**కరపత్రం మందమర్రి ఏప్రిల్ 12:-**



ఏరియాలో ఏప్రిల్ 14న నిర్వహించు 134వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు తెలిపారు. శనివారం ఏరియా జిఎం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏరియాలోని సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్కు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. అదేవిధంగా స్థానిక సీఈఆర్ క్లబ్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు, సంఘం సభ్యులకు తెలిపారు. జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ లైసెన్ అధికారి మైత్రేయ బంధు, ఎస్టి లైసెన్ అధికారి బాబు, ఏరియా డివైపిఎం ఎండి ఆసిఫ్, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాయలింగు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సుదర్శన్, హరి రామకృష్ణ, కే తిరుపతి, రవికుమార్, శివ, తిరుపతి, ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ప్రతినిధుల సభను జయప్రదం చేయండి

**కరపత్రం ఏప్రిల్ 12 (మంచిర్యాల బ్యూరో):-**



మున్నూరు కాపు మహా గర్జన కు పునాది వేయడానికి ఆదివారం హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహించు మున్నూరు కాపు ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని మున్నూరు కాపు సంఘం యువజన రాష్ట్ర కార్యదర్శి గుర్రపు సతీష్ పటేల్ శనివారం ప్రకటనలో కోరారు. మున్నూరు కాపుల గౌరవం, సత్తా చాటే గర్జనకు అందరం ఒకే వేదికపై కలుసుకోబోతున్నామని తెలిపారు. ఈ సదస్సులో వార్డు సభ్యుల నుంచి ఎంపీ స్థాయి వరకు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, సినీ, సాంస్కృతిక కళా ప్రముఖులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మున్నూరు కాపు ముఖ్య సలహాదారులు, జిల్లా అధ్యక్షులు, రచయితలు, మేధావులు హాజరవుతున్నారని తెలిపారు. మున్నూరు కాపు కుల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ ప్రతినిధుల సభలో గర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరించనున్నారని తెలిపారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆసరా ఫించన్ డబ్బులు

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి.. వృద్దులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఫించన్లు అందించాలి. కేసీఆర్ పెంచిన ఫించన్ తప్ప సీఎం రేవంత్‌రెడ్డి ఏమీ పెంచలేదు. ఆయన చల్లగా ఉండి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మాకు వచ్చిన ఫించన్ నుంచి బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు ఇస్తున్నానని స్వచ్ఛందంగా వచ్చి డబ్బులు ఇచ్చారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ మహాసభకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడానికి శనివారం మొయినాబాద్ మున్సిపాలిటి కేంద్రంలోని స్టార్ కన్వెన్షన్‌లో సన్నాహాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన న్యాలట నర్సమ్మ, న్యాలట యాదమ్మ, న్యాలట పాపమ్మ, మంగళి బిక్షపమ్మలు కలిసి చందాగా రూ.5 వేల నగదును ఎన్కేపల్లి



బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి రాము ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితారెడ్డికి అందించారు. 10 ఏండ్ల క్రితం రూ.2 వందలు ఉన్న ఫించన్‌ను కేసీఆర్ సీఎం అయిన తరువాత రూ. 2 వేలు ఇచ్చిండు. అదే ఫించన్ వస్తుంది. మా ప్రభుత్వం వస్తే రూ.4 వేలు ఇస్తామని కాంగ్రేసోళ్లు చెప్పడంతో కేసీఆర్‌కు ఓట్లు వేయకుండ కాంగ్రేసోళ్లకు వేసి మోసపోయాము. ఇప్పటి వరకు రూ. 4 వేలు రావడం లేదు. మళ్లీ కేసీఆర్ సార్ రావాలని మా ఫించన్ డబ్బులు ఇచ్చామని మాజీ మంత్రి సబితారెడ్డికి తెలిపారు. సభకు స్వచ్చంధంగా డబ్బులు ఇచ్చిన ఫించన్ లబ్దిదారులను మాజీ మంత్రి సబితారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోంపల్లి అనంతరెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నర్సింహ్మారెడ్డి, షేక్ బహేబూబ్, ఎంఏ రావూఫ్, జయవంత్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మోర శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు సుధాకర్‌యాదవ్, దారెడ్డి శోభా, మంజూల, మాజీ ఎంపీటీసీ మాణిక్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



కరపత్రం బాన్సువాడ ఏప్రిల్ 12

ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై శనివారం ఉద్యోగ ఉపాధ్యాయుల జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐదు బకాయి డీఏలు, పిఆర్సి, హెల్త్ కార్డు, సిపిఎస్ రద్దు, పెన్షనర్ల బకాయిలు ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ మొదలగు 57 సమస్యలను చైర్మన్ నరాల వెంకటరెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి ఓపియాస్ ను ప్రవేశపెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటరెడ్డి, కార్యదర్శి దేవేందర్, కుశాల్, నాగరాజు, సాయి రెడ్డి ,హనుమంత్ రెడ్డి, చింతల లింగం, విట్టల్ రావు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ

- కమాండ్ కంట్రోల్ రూమ్ లో సీసీ కెమెరాల ద్వారా వీక్షన...
- 1300 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నిజామాబాద్ నగరంలో హనుమాన్ శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పోలీసు కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు. శనివారం నగరంలోని నీలకంతేశ్వర్ దేవాలయం నుండి ఆర్ఆర్ చౌరస్తా వరకు గల జరిగే శోభయాత్రను సీసీ పర్యవేక్షించారు. కంతేశ్వర్ వద్ద నుంచి ప్రారంభమైన శోభయాత్రలో సీపీ పాల్గొని పోలీసు అధికారులకు, సిబ్బందికి బందోబస్తుపై సలహాలు, సూచనలు ఇచ్చారు. బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి పటిష్టమైన నిఘా వ్యవస్థను



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలని,ఎవరు కూడా ఎక్కడ కూడా ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి రూమర్సులను నమ్మకూడదని,శోభయాత్ర పూర్తిగా సీసీ కెమెరాల



నిఘా మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్లో ఏర్పాటు చేసినటువంటి దాదాపు 225 సీసీ కెమెరాల ఫుటేజ్ విభాగము ద్వారా హనుమాన్ శోభయాత్రను వీక్షించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కోనాపూర్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కరపత్రర్ బాన్సువాడ ఏప్రిల్ 12

బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పాటి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మండలి ఆధ్వర్యంలో భజన కీర్తనలు ఆలపించారు. అనంతరం ఆలయ ఆవరణలో మాజీ సర్పంచ్ వెంకటరమణారావు దేశ్ముఖ్ భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఈ ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బెట్టింగ్ నిర్వాహకుడి అరెస్ట్



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

ఆన్ లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఓ యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. సిఐ కథనం ప్రకారం నగరంలోని లతీఫ్ కాలనీకి చెందిన షేక్ ఆసిఫ్ అలీ గత కొన్ని రోజులుగా ఆన్ లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సీఐ సురేష్ కుమార్, ఆరో టౌన్ ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యంలో అర్సపల్లి బైపాస్ రోడ్డులోని ఇండియన్ పెట్రోల్ బంకులో వ్యక్తిని అరెస్ట్ చేశారు. అప్పటికే నిందితుడు ఆన్ లైన్ లో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా తాను ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహించడానికి నిజామాబాద్ లో కొంత మంది యువకులకు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మాయ మాటలు చెప్పి వారితో ఆన్ లైన్ లో డబ్బులు వసూలు చేసుకుని క్రికెట్ బెట్టింగ్ ఆడించేవాడినని ఆసిఫ్ ఆలీ ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ సురేష్ కుమార్ తెలిపారు.

# ఘనంగా వీర హనుమాన్ విజయయాత్ర...



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

బోధన్ పట్టణంలో వీర హనుమాన్ విజయయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం హనుమాన్ జన్మోత్సవం సందర్బంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతి మందిరం నుండి విజయయాత్ర ప్రారంభించారు. నిర్వహించే వీర హనుమాన్ విజయయాత్ర మారుతి మందిరం నుండి కొత్త బస్ స్టాండ్ చేరుకుని తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ముందుగా మారుతి మందిరంలో



ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ వేద మంత్రోచ్చరణాల నడుమ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెహన్ రెడ్డి, శ్రీ చక్రేశ్వర శివ, మారుతి మందిరాల చైర్మన్లు హరికాంత్ చారి, గుండేటి శంకర్, నాయకులు తూము శరత్ రెడ్డి, అంకు దాము, కోటేశ్వరరావు, వినోద్, హరికృష్ణ, హనుమాన్ మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.




# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి







- అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారునవీపేట్ మండలం నాగేపూర్,నిజాంపూర్,నాలేశ్వర్, నవీపేట్ లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం సందర్శించారు.రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి,కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు.కాంటా చేసేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని రైతులకు సూచించారు.కాగా,నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట డీసీఓ శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై ఏసీపీకి వినతి



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

ఈ నెల 14న నగరంలోని వర్ని చౌరస్తా లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు అనుమతివ్వాలని వర్ని రోడ్డు మాల సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ ఏసిపి కి, రెండో టౌన్ ఎస్సై కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి సానుకూలంగా స్పందిస్తూ జయంతి ఉత్సవాలు జరుపుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు, సోమవారం ఉదయం 9 గంటలకు పంచశీల పథకావిష్కరణ, సాయంత్రం 6 గంటలకు జయంతి ఉత్సవాల సందర్భంగా సమావేశం ఉంటుందని సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రామచంద్ర గైక్వాడ్, ముత్యాల మారుతి తెలిపారు.

# బిజెపి కి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం ....

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

- దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిన బిజెపి....
- కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంది.
- ఇద్దరు ముఖ్యమంత్రి అభ్యర్థులను కామారెడ్డి లో ఓడ గొట్టింది బిజెపియే.
- బిజెపిని అడుగుపెట్టనీయమనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం..
- బిజెపి యాడుందని విర్రవీగిన కేసీఆర్ అడ్రస్ లేకుండా పోయిందు...
- కాంగ్రెస్ ముక్త్ భారత్ ... కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం పోరాటం....
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...





భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం , 44 ఏళ్ల కఠోర శ్రమ , పోరాటం, త్యాగాల తో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి , ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ లో గావ్ చలో / బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో , జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రెవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయారన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని, సొంత జిల్లా మహబూబ్ నగర్ లో పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కూడా బిజెపి కైవసం చేసుకుందనే విషయాలు మరిచిపోయి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని . విమర్శించారు . 2 కేంద్ర మంత్రులు, 8ఎంపీలు , 8 ఎమ్మెల్యేలు , ముగ్గురు ఎమ్మెల్సీల బలంతో సత్తా చాటి చెప్పే విధంగా, ప్రజా ఆశీస్సులతో అన్నింట విజయం సాధించే దిశలో అడుగులు వేస్తున్న బిజెపిని, అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగల్బాలు పలుకుతు, పగటి కలలుకంటున్నారని ఘాటుగా విమర్శించారు. బీజేపీ బ్రిటిష్ వారికన్నా ప్రమాదకరమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దేశ ప్రజల ను అవమానించడమే శ్రీనన్నారు. దేశం మొత్తానికి మూడు పర్యాయాలు బీజేపీని అధికారంలోకి తీసుకురావడం నేటి రాజకీయ పరిస్థితుల్లో మామూలు విషయం కాదని , బిజెపి పట్ల అన్ని వర్గాల ప్రజలకు ఉన్న నమ్మకం విశ్వాసం , ఆదరణ తో నే ఇది సాధ్యమైందన్నారు . నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశం కోసమే అంకితమైన బిజెపి పార్టీని బ్రిటిషర్ల కంటే ప్రమాదమని రేవంత్ రెడ్డి మాట్లాడడానికి కొంచమైనా సిగ్గుండాలన్నారు . 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పాలనలో, 2014 నుండి దేశాన్ని నడిపిస్తున్న ప్రధాన మోడీ పాలన మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైందన్నారు. అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు . ప్రస్తుతం బీజేపీ దేశాన్ని కాంగ్రెస్ వలయం నుండి విముక్తం చేయాలని సంకల్పించిందన్నారు. ఆ దిశలోనే బిజెపి రాజీలేని పోరాటం కొనసాగిస్తూ , దేశంలోని 16 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు, ఆరు రాష్ట్రాల్లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. బిజెపిని అడుగుపెట్టనీయమన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు దీటుగానే బిజెపి గట్టి సమాధానం చెబుతుందని , కాంగ్రెస్ ముక్త్ భారత్, కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం బిజెపి నిరంతర పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో బిజెపి యాడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్రస్ నేడు గల్లంతయిందన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేని దుస్థితికి వచ్చిందని, కమలం శక్తి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందన్నారు. బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని , ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయవద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అలుగునూరు 133 ,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారి రషీద్ సేవలు మరువలేనివి...



**కరపత్రం-హుజురాబాద్:**
హుజరాబాద్ మండలంలోని చిన్న పాపయ్యపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా ఉన్న మహమ్మద్ రషీద్ సేవలు మరువలేనివని గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది అన్నారు. ప్రత్యేక అధికారిగా పనిచేస్తూ కరీంనగర్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి పై వెళ్లిన మహమ్మద్ రషీద్ ను పంచాయతీ కార్యాలయం లో శనివారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సత్వరమే పనులు చేపట్టారని కొనియాడారు. అదేవిధంగా పంచాయతీ సిబ్బంది వేతనాలను సకాలంలో మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఇల్లందుల సంపత్, సిబ్బంది రొంటాల ప్రభాకర్, సాంబయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సదానందం, మొలుగూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నాసాలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ...



**కరపత్రం-హుజురాబాద్:**
హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్లో జాతీయస్థాయిలో రెండవ బహుమతి పొందారు. వీరిని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మెడల్స్, సర్టిఫికెట్స్ తో అభినందించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... విద్యార్థులు ఈ విధంగానే అన్ని రంగాల్లో రాణించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్ల సందీప్ కుమార్ మాట్లాడుతూ.. నాసా ప్రతి సంవత్సరం నిర్వహించే ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్లో మా పాఠశాల విద్యార్థులు విజువల్, అనిరుద్, బిందు, హర్షిత్, భరద్వాజ్ యశస్విని, శరణ్య టీం స్పేస్ లో జీవించడం ఎలా అనే అంశం పైన చేసిన కొలంబ అనే ప్రాజెక్టు రెండో బహుమతి గా జాతీయస్థాయిలో సెలెక్ట్ కావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, శ్రీనివాస్, వినీత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బిజెపి కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి కార్యకర్తలు నాయకులు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 12**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో ఏప్రిల్ 6, 1980న ఒక కొత్త అధ్యాయం మొదలైంది. అదే భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం. ప్రజల ఆశయాలకు ప్రతిరూపంగా, దేశ భవిష్యత్తును నూతన దిశగా నడిపించాలనే సంకల్పంతో ఆవిర్భవించి, అంచెలంచెలుగా ఎదుగుతూ, దేశవ్యాప్తంగా విస్తరించింది. ఈ రోజు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా చరిత్రకెక్కింది. 1951లో శ్యామప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో జాతీయవాద సిద్ధాంతంతో ఏర్పడ్డ జనసంఘ్ దేశ సమగ్రతకు పెద్దపీట వేస్తూ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రబోధించిన ఏకాత్మ మానవవాదాన్ని తారకమంత్రంగా ప్రజలలో పని చేసింది. ఇందిరా గాంధీ నియంతృత్వ ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసి జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలోని జనతా పార్టీలో జనసంఘ్ విలీనమైంది. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల కారణంగా బిజెపిగా ఆవిర్భవించింది.పార్టీ ఆవిర్భవించిన స్వల్ప కాలంలోనే జాతీయ పార్టీగా గుర్తింపు పొందింది. 1984 లోక్సభ ఎన్నికల్లో ఓట్ల శాతం పరంగా దేశంలో రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది. 1989లో 86 సీట్లు, 1991లో 116 సీట్లు సాధించి దేశ రాజకీయాల్లో బిజెపి ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగింది. 1996 ఎన్నికల్లో దేశంలో అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించినా, నైతిక విలువలకు పెద్దపీట వేసి అధికారానికి దూరమైంది. 1998, 1999 సార్వత్రిక ఎన్నికల్లో అటల్ బిహారీ వాజ్పేయి గారి నాయకత్వంలో అతిపెద్ద పార్టీగా అవతరించి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.



### బిజెపి పాలనలో అభివృద్ధి

గత 45 ఏళ్ల ప్రయాణంలో కార్యకర్తల త్యాగం, శ్రమ, సేవాభావంతో బిజెపి ప్రజల విశ్వాసాన్ని చూరగొంది. ఈ ప్రయాణంలో 6 సంవత్సరాలు అటల్ బిహారీ వాజ్పేయి గారి నేతృత్వంలో, ఆ తర్వాత గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ శక్తివంతమైన నాయకత్వంలోని ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, ప్రపంచ వేదికలపై దేశ ప్రతిష్టను ఇనుమడింప చేశాయి.
అటల్ బిహారీ వాజ్పేయి పాలనలో అణు పరీక్షలు, టెలికాం రంగంలో సంస్కరణలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి మద్దతుతో అభివృద్ధిని పట్టాలెక్కిస్తూనే, సంక్షేమానికి పెద్దపీట వేశారు. వాజిపేయి వారసత్వాన్ని అందిపుచ్చుకున్న నరేంద్ర మోదీ పాలనలో దేశాభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. దేశం కోసం, ప్రజల కోసం అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులు, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం, తాజాగా వ సవరణ చట్టం అందులో కొన్ని, కోవిడ్ విపత్తును ఎదుర్కొన్న విధానంలో, వాక్సినేషన్లో దేశం అనుసరించిన విధానాలు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచాయి.
వాజ్పేయి హయాంలో రహదారులు, రైల్వే లైన్లు, జల రవాణాలో దేశంలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులకు బీజం పడింది. తర్వాత నరేంద్ర మోదీ నేతృత్వంలో గత 11 ఏళ్లలో మౌలిక వసతుల కల్పనలో దేశంలో అద్భుతంగా పురోగమించింది. రోడ్లు, రైల్వేలు, మెట్రో, విమానాశ్రయాలు గణనీయంగా అభివృద్ధి చెందాయి.
ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్, హర్ ఘర్ జల్, ముద్రా, అయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో గొప్ప పరివర్తన తీసుకొచ్చాయి. కేంద్ర నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు కేటాయిస్తూ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారు. అమృత్ భారత్ ద్వారా పట్టణాలనూ, అభివృద్ధి చేస్తున్నారు. నేడు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచింది. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనేది కేవలం నినాదం కాదు దేశాభివృద్ధికి మార్గదర్శకం. నేడు, ప్రపంచ దేశాలు భారత్ నాయకత్వాన్ని కోరుకునే స్థాయికి చేరుకున్నాం..

### తెలంగాణ అభివృద్ధికి మోదీ సహకారం

తెలంగాణ అభివృద్ధికీ మోదీ ప్రభుత్వం గణనీయంగా కృషి చేస్తోంది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీను పునః ప్రారంభించడం ద్వారా రాష్ట్ర రైతులకు ఎరువుల కొరత లేకుండా చూశారు. రాష్ట్ర రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, యాంత్రీకరణ, మద్దతు ధర, కిసాన్ సమ్మాన్ నిధి సాయం, బీమా, రుణాలు అందుబాటులోకి తీసుకొచ్చి, వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. నిజామాబాద్లో పసుపు బోర్డు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున జాతీయ రహదారులు, రైల్వే లైన్లు నిర్మించి రాష్ట్రంలో రవాణా సదుపాయాలు మెరుగుపర్చారు. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి మార్గం సుగమం చేశారు. రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్, ఎయిమ్స్, టెక్స్టైల్ పార్క్ సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, ప్రపంచ వారసత్వ సంపదలో రామప్పకు స్థానం కల్పించడం వంటి అనేక చర్యలు తెలంగాణ అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నాయి. గత 11 ఏళ్లలో మోదీ ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వెచ్చించింది.
కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన సహకారాన్ని ప్రజలకు వివరించడానికి ఏప్రిల్ 10, 11, 12న గావ్ చలో బస్తీ చలో పేరుతో ప్రతి బిజెపి నాయకుడు ప్రజల వద్దకు వస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు వివరిస్తారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్........పాదయాత్ర.....

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 12**
జమ్మికుంట పట్టణం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తేదీ 12-04-2025 ఉదయం 9 గంటల నుండి జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తా లో అంబెడ్కర్ విగ్రహం కు పువ్వుల మాల వేసి ( మోత్కులగూడెం ) 9,10 మరియు 11 వార్డులలో పాదయాత్ర నిర్వహించబడింది.ఈ కార్యక్రమం లో జమ్మికుంట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్,కాంగ్రెస్ పార్టీ బ్లాక్-బి అధ్యక్షులు మోలుగూ రి సదయ్య, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గూడెపు సారంగపాని,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్. చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజి సర్పంచ్ పొనగంటి మల్లయ్య, టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రేణుక-శివకుమార్,మండల యూత్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, మాజి కౌన్సెలర్ పొనగంటి రామ్, బిట్ల మోహన్,సాయిని రవి, నాగేందర్, పొనగంటి రవి, ఎగ్గాని శ్రీనివాస్, నరిగే సుమన్, పొనగంటి విష్ణువర్ధన్, తోట స్వప్న,మోలుగురి సతీష్, నాగేంద్ర చారీ, ఉడుగుల మల్లయ్య,ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్, రాజాకొమురయ్య,పొనగంటి కుమార్,ముద్దామాళ్ళ రవి, దొడ్డె సదానందం, చందుపషా, మడిపల్లి అశోక్, తిరుపతి శ్రీనివాస్, దేశిని శ్రీనివాస్, పాతకాల అనిల్,,దాదాపు ఈ యాత్రలో వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాలుగొని విజేయవంతం చేసినారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,జమ్మికుంట పట్టణ,మండల, ,మహిళా కాంగ్రెస్,అనుబంధ సంఘాల కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ ఎస్ టి సెల్ బీసీ సెల్, కిసాన్ సెల్ నాయకులు పాలుగొని పాదయాత్ర ను విజయవంతం చేసినారు.

